# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.
Janam Reporter
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948



సంపుటి : 01 సంచిక : 165 సంపాదకులు : సిరిశాల సురేష్ కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 08 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# యాప్‌ను తీసుకువస్తున్న హైడ్రా

ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తోంది హైడ్రా.

చెరువులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు హైడ్రా కీలకం తీసుకుంది.

నిరంతరం నిఘా పెట్టేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది.

45 ఏళ్లలో పూర్తి స్థాయిల చెరువు నీరు విస్తరించిన తీరుపై సమాచారం సేకరించనున్నారు.

ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువులను గుర్తించేందుకు కసరత్తు ప్రారంభించారు.



చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు హైడ్రా కీలకం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే నగరంలో చెరువుల పరిరక్షణపై లేక్ ప్రొటక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సోమవారం హైడ్రా కమిషనర్ ,లేక్ ప్రొటక్షన్ కమిటీ ఛైర్మెన్ ఏవీ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, ప్రజావసరాలకు నిర్దేశించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా.. నిరంతరం నిఘా పెట్టేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తోంది హైడ్రా. ఎక్కడ ఆక్రమణలు జరుగుతున్నా యాప్ ద్వారా సమాచారం క్షణాల్లో హైడ్రాకు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ యాప్‌లోనే ప్రజలు ఫిర్యాదు చేసే అవకాశం, క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన, చర్యల నమోదు ఉంటుంది. మిగతా..2లో

> హ్యుందాయ్ క్రెటా స్పెషల్ ఎడిషన్ త్వరలో విడుదల.. డిటైల్స్ లీక్ ఆసిఫ్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత.. కాంగ్రెస్, ఎంఐఎం నేతల మధ్య ఘర్షణ వాటికి పూర్వవైభవం తీసుకువచ్చే పనిలో హైడ్రా ఉంది.

## తెలంగాణలో ఎల్లుండి మోస్తరు వర్షాలు..!



- కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచికొడుతున్నాయి.
- వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు మిగతా..2లో

## అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..



- తెలంగాణలో వరదలు సృష్టించిన విధ్వంసాన్ని రేవంత్ రెడ్డి వివరించారు.
- తెలంగాణకు వరద నష్టం సాయం పెంచాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు.
- ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

## మాజీ సీఎంకు ఫోన్ చేసిన మోదీ



- రక్తంలో చక్కెర శాతం పడిపోవడంతో మాజీ సీఎంను గత శనివారం
- 1990లో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.
- ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయడంపై సోరెన్ కృతజ్ఞతలు తెలిపారు.

న్యూఢిల్లీ: అస్వస్థత కారణంగా ఆసుపత్రిలో చేరిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయి సోరెన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఉదయం ఫోన్ చేశారు. మిగతా..2లో

## టీ20ల్లో కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన హార్దిక్ పాండ్యా



బ్యాటింగ్‌లో అతను దుమ్మురేపాడు. కేవలం 16 బంతుల్లోనే 39 రన్స్ చేశాడు.

87 వికెట్లు తీసిన పాండ్యా.. ఆ ఫార్మాట్‌లో నాలుగవ స్థానంలో ఉన్నాడు.

బంగ్లాతో మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఓ వెరైటీ షాట్ కొట్టాడు.

గ్వాలియర్: టీ20ల్లో విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును హార్దిక్ పాండ్యా బ్రేక్ చేశాడు. గ్వాలియర్‌లో ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మిగతా..2లో

## లిక్కర్ లాటరీలో జోక్యంపై సర్కార్ సీరియస్



లిక్కర్ లాటరీ వ్యవహారంలో ఆంధ్రజ్యోతి కథనాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించింది.

ఒక్కో షాపు కోసం రూ.2 లక్షల డీడీ ఇవ్వాల్సి ఉంటుంది.

లిక్కర్ షాపులో విషయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుంటారని తెలిసింది.

కొందరు వ్యాపారులను కూటమి ఎమ్మెల్యేలు బెదిరిస్తున్నారని తెలుస్తోంది.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మద్యం షాపుల కోసం జారీచేసిన లాటరీ వ్యవహారం కాక రేపుతోంది. లాటరీ విషయంలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుంటారని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి

## పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..




గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు.

రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

హైదరాబాద్ : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2లో

## బంగారం కొత్త పుంతలు.. రూ.78,700లతో జీవిత కాల గరిష్టానికి పుత్తడి ధర..!



ఫలితంగా పుత్తడి ధర మెరుపులు మెరిపిస్తూ కొత్త రికార్డుల పుంతలు తొక్కుతోంది.

బంగారం ధర 0.14 శాతం వృద్ధితో 2671.50 డాలర్లు పలికింది. మిగతా..2లో

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

- ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
- హైడ్రా తీసుకుంటున్న నిరయాలపై మండిపడుతున్నారు.
- ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా..



హైదరాబాద్, : తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. మిగతా..2లో

## త్వరలో మాల్దీవుల్లో ప్రధాని మోదీ పర్యటన



మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్‌లోకి అడుగుపెట్టారు.

ఈసారి భారత్‌లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు..

తమ దేశంలోని భారత సైనికులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిగతా..2లో

## కౌలు రైతుల చట్టాల పై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష..!



- వ్యవసాయ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- 1956 లోనే కౌలు రైతుల చట్టం తీసుకుని వచ్చారు.
- గత ఐదేళ్ల కాలంలో కౌలు రైతులు ఇబ్బందులు పడ్డారు,

అమరావతి,: కలెక్టరు కార్యాలయంలో కౌలు రైతుల చట్టం పై ఐదు జిల్లాల వ్యవసాయ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం

## ఏపీకి రెండు తుఫాన్ల తీవ్ర హెచ్చరిక!




- రెండు తెలుగు రాష్ట్రాలలోనూ వర్షాలు కురుస్తున్న పరిస్థితి ఉంది.
- ఏపీలో రానున్న మూడు రోజులు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా
- బంగాళాఖాతంలోనూ రెండు తుఫాన్లు ఏర్పడే అవకాశం ఉందని ఐఎండి మిగతా..2లో

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి, పోలవరం నిధులు, రాష్ట్రంలో వివిధ రహదారుల అభివృద్ధి,

రాష్ట్రంలో వివిధ రహదారుల అభివృద్ధి, రైల్వేజోన్ శంకుస్థాపన,

మంగళవారం ఉదయం 11.30 గంటలకు కేంద్ర మంత్రి గడ్కరీని కలవనున్నారు.



రెండు రోజుల హస్తిన పర్యటనకు వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , ప్రధాని మోదీ తో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 1.30 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లిన చంద్రబాబు..చేరుకొని నేరుగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చించే అవకాశముంది.

# అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. తెలంగాణకు వరద నష్టం సాయం పెంచాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో వరదలు స ృష్టించిన విధ్వంసాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో మూసీ ప్రక్షాళన అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. కేంద్రం చేపడుతున్న నమామి గంగే ప్రాజెక్టు తరహాలో మూసీ ప్రక్షాళన కార్యాచరణకు కూడా నిధులు అందించాలని రేవంత్ రెడ్డి హెూంమంత్రి అమిత్ షాను కోరినట్టు తెలుస్తోంది. ఇవాళ ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. దేశంలో నక్సలిజం రూపుమాపడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు కూడా హాజరయ్యారు.

# పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..

మొదటి పేజి తరువాయి

తీవ్ర విమర్శలు చేశారు. పనిమంతుడని పందిరేపిస్తే పిల్లి తోక తగిలి కూలిందట.. గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి భయాన్ని స ృష్టించాడు. తీరా చూస్తే, రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. అయ్యా.. నువ్వు కొత్తగా ఆదాయం స ృష్టించుడు లేకుండా పాయే. కానీ, ఉన్నది ఊడగొడుతున్నవ్. ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నావో అర్థమైతుందా? నీ ఫోర్ బ్రదర్ సిటీపై ఫోకస్ చేసి, అక్కడ క ృత్రిమ రియల్ బూమ్ కోసం ఆలోచిస్తున్నట్లున్నవ్ సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతది. ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి తెలంగాణను! అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి, పోలవరం నిధులు, రాష్ట్రంలో వివిధ రహదారుల అభివ ృద్ధి, రైల్వేజోన్ శంకుస్థాపన, సెయిల్‌లో విశాఖ స్టీల్ విలీనం, ఇటీవల సంభవించిన వరద బాధితులను ఆదుకొనేందుకు కేంద్రం నుంచి సాయం తదితర అంశాలను చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. విభజన హామీలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.అనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు కేంద్ర మంత్రి గడ్కరీని కలవనున్నారు. సాయంత్రం పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పురీతో భేటీ కానున్నారు. ఆ తర్వాత రాత్రి 8 గంటలకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో, రాత్రి 11.15 గంటలకు నిర్మలా సీతారామన్‌తో సీఎం భేటీ కానున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చించే అవకాశముంది.

# టీ20ల్లో కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన హార్దిక్ పాండ్యా

మొదటి పేజి తరువాయి

టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కీలక పాత్ర పోషించాడు. తొలి బౌలింగ్‌లో 4 ఓవర్లలో 26 రన్స్ ఇచ్చి ఓ వికెట్ తీసుకున్నాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌లో అతను దుమ్మురేపాడు. కేవలం 16 బంతుల్లోనే 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 243.75 స్ట్రయిక్ రేట్‌తో అతను చెలరేగిపోయాడు. అయితే ఆ హిట్టింగ్ సమయంలోనే.. కోహ్లీ రికార్డును పాండ్యా బ్రేక్ చేశాడు. ఇప్పటి వరకు టీ20ల్లో.. సిక్సర్‌తో టీమిండియాను అయిదుసార్లు గెలిపించాడు పాండ్యా. గతంలో కోహ్లీ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్ చేశాడు. కోహ్లీ ఇప్పటి వరకు నాలుగు సార్లు సిక్సర్‌తో భారత జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన నాలుగవ బౌలర్‌గా హార్దిక్ పాండ్యా నిలిచాడు. 87 వికెట్లు తీసిన పాండ్యా.. ఆ ఫార్మాట్‌లో నాలుగవ స్థానంలో ఉన్నాడు. హర్షదీప్ సింగ్ ఖాతాలో 86 వికెట్లు ఉన్నాయి. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా యజువేంద్ర చాహల్ నిలిచాడు. అతను ఇప్పటి వరకు 96 వికెట్లు తీసుకున్నాడు. బంగ్లాతో మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఓ వెరైటీ షాట్ కొట్టాడు. తస్కిన్ వేసిన బౌన్సర్‌ను .. వికెట్ కీపర్ మీదుగా బాదాడు. శరీరం మీదకు వచ్చిన బౌన్స్‌ను.. కేవలం తన బ్యాట్‌తో కీపర్ వైపు మళ్లించాడు. ఆ బంతి బౌండరీకి వెళ్లింది. ఆ స్ట్రోక్‌కు చెందిన వీడియోను బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది.

# తెలంగాణలో రేపు, ఎల్లుండి మోస్తరు వర్షాలు..!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : తెలంగాణలో గత కొద్ది రోజుల నుంచి మోస్తరు వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మంగళ, బుధవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ నెల 8వ తేదీన ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం నాడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కానీ ఏ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలను వాతావరణ శాఖ విడుదల చేయలేదు.

# కౌలు రైతుల చట్టాల పై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష..!

మొదటి పేజి తరువాయి

ఇందులో ఆయన కొన్ని కీలక కామెంట్స్ చేసారు. 1956 లోనే కౌలు రైతుల చట్టం తీసుకుని వచ్చారు. 2011 లో కౌలు రైతుల చట్టం లో అనేక మార్పులు చేశారు, దీన్ని వల్ల సమస్యలు వచ్చాయి. గత ఐదేళ్ల కాలంలో కౌలు రైతులు ఇబ్బందులు పడ్డారు, కౌలు కార్డులు ఎవరికి ఇవ్వలేదు అని అన్నారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి చట్టం చేయడం కాకుండా రైతులు, కౌలు దారుల తో చర్చించి నిర?యం తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. 7 ప్రాంతీయ సదస్సులు పెట్టి అందరి అభిప్రాయాలు తీసుకొని చట్టం రూపకల్పన చేస్తాం అన్నారు. ఇక ఇందులో భాగంగానే తొలి ప్రాంతీయ సదస్సు గుంటూరు లో పెట్టాం. అందరికీ ఆమోదయోగ్యమైన, ప్రయోజనకరమైన కౌలు చట్టం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# యాప్‌ను తీసుకువస్తున్న హైడ్రా

ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడమే కాదు.. వాటికి పూర్వవైభవం తీసుకువచ్చే పనిలో హైడ్రా ఉంది. ఆక్రమణలు తొలగించిన చెరువుల్లో డెబ్రీస్‌ను పూర్తి స్థాయిలో తొలగించడం, మొదటి దశగా సున్నం చెరువు, అప్పాచెరువు, ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పనులు ప్రారంభించాలని నిర?యం తీసుకున్నారు. ఓఆర్ఆర్ పరిధిలో ఎన్ని చెరువులున్నాయి, ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయి లెక్కలు తేల్చాలంటూ అధికారులకు సూచించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు శాస్త్రీయ పద్ధతుల అనుసరించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్ధారించిన ఎఫ్‌టీఎల్ సరిగా లేని పక్షంలో వాటిని సవరించేందుకు చర్యలు చేపట్టనున్నారు. 45 ఏళ్ల డేటా ఆధారంగా చెరువుల ఎఫ్‌టీఎల్, మాగ్జిమమ్ వాటర్ స్ప్రెడ్ ఏరియా గుర్తించనున్నారు. ఇందుకు ఎన్ఆర్ఎస్ఏ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, ఇరిగేషన్ విభాగాల డేటాతో సరిపోల్చి నిర?యం తీసుకోనున్నారు. విలేజ్ మ్యాప్స్, భూ వినియోగం సర్వే నంబర్లతో సహా సమచారం ఇచ్చే కాడాస్ట్రల్ మ్యాప్స్ , 45 ఏళ్లలో పూర్తి స్థాయిల చెరువు నీరు విస్తరించిన తీరుపై సమాచారం సేకరించనున్నారు. హిమాయత్ సాగర్‌తో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపు ప్రారంభించి అదే విధానాన్ని అన్ని చెరువుల విషయంలో పాటించేందుకు చర్యలు చేపట్టనున్నారు. చెరువుల ఆక్రమణలపై 2018లో కాగ్ ఇచ్చిన నివేదిక పరిశీలించి, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువులను గుర్తించేందుకు కసరత్తు ప్రారంభించారు. చెరువుల పరిరక్షణపై ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపైనా సమీక్ష నిర్వహిస్తున్నారు.

# బంగారం కొత్త పుంతలు.. రూ.78,700లతో జీవిత కాల గరిష్టానికి పుత్తడి ధర..!

కీలక వడ్డీరేట్లు తగ్గిస్తూ యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిరయం తీసుకోవడం, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులకు స్వర్గధామంగా బంగారాన్ని పరిగణిస్తున్నారు. ఫలితంగా పుత్తడి ధర మెరుపులు మెరిపిస్తూ కొత్త రికార్డుల పుంతలు తొక్కుతోంది. సోమవారం దేశీయ బులియన్ మార్కెట్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.250 వ ృద్ధితో రూ.78,700 లకు చేరుకుంది. దీంతో జీవిత కాల గరిష్టానికి బంగారం ధర చేరుకున్నది. దేశీయంగా జ్యువెల్లరీ వ్యాపారులు, కస్టమర్ల నుంచి గిరాకీ పెరగడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ బంగారానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధర పెరుగుతోంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.78,450 వద్ద ముగిసింది. ఇదిలా ఉంటే, శుక్రవారం ధరతో పోలిస్తే కిలో వెండి ధర సోమవారం రూ.200 తగ్గి రూ.94 వేల వద్ద స్థిర పడింది. ఇక సోమవారం దేశీయ బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 పుంజుకుని రూ.78,300 వద్ద నిలిచింది. శుక్రవారం రూ.78,100 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఏషియన్ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారం ధర 0.14 శాతం వ ృద్ధితో 2671.50 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 0.61 శాతం పతనమై 32.20 డాలర్ల వద్ద ముగిసింది. ఇదిలా ఉంటే, ఆర్థిక వ్యవస్థ వ ృద్ధి రేటును ప్రోత్సహించేందుకు యూఎస్ ఫెడ్ రిజర్వ్ వచ్చే నెలలో మరో 50 బేసిక్ పాయింట్లు వడ్డీరేట్లు తగ్గిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నరు.

# మాజీ సీఎంకు ఫోన్ చేసిన మోదీ



మొదటి పేజి తరువాయి

ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని అభిలషించారు. చంపయి సోరెన్ సన్నిహితుడు ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రక్తంలో చక్కెర శాతం పడిపోవడంతో మాజీ సీఎంను గత శనివారం ఉదయం 9 గంటలకు జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ ఆసుపత్రిలో చేర్చారు.

### ప్రధానికి కృతజ్ఞతలు

ప్రధానమంత్రి ఫోన్ చేసి తన ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయడంపై సోరెన్ క ృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్యం ఇప్పుడు మెరుగ్గా ఉందన్నారు. భగవంతుడు, తన పూర్వీకులు, వైద్యుల క ృషి, ప్రజలందరి ప్రార్థనలతో కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అవుతున్నట్టు తెలిపారు. మీకు కష్టమొస్తే ఆదుకోవడంలో ముందుంటాం.. మాల్దీవులకు మోదీ అభయం

### హేమంత్ సోరెన్ ట్వీట్

కాగా, చంపయి సోరెన్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ జారా?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "చంపయి సోరెన్ త్వరలో కోలుకోవాలని మారంగ్ బురు (గిరిజనుల ఆరాధ్య దైవం)ను ప్రార్థిస్తున్నారు. ఆయన చిరకాల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని హేమంత్ సోరెన్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

### చంపయి సోరెన్ ప్రస్థానం

జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేయడంతో గత ఫిబ్రవరి 2న జారా?ండ్ ముఖ్యమంత్రిగా చంపయి సోరెన్ పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత జూలైలో హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో సీఎం పదవికి చంపయి సోరెన్ రాజీనామా చేశారు. దీంతో తిరిగి హేమంత్ సోరెన్ సీఎం అయ్యారు. ఈ పరిణామలతో అసంత ృప్తి చెందిన చంపయి సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం సీఎం హిమంత బిస్వా శర్మ, జారా?ండ్ బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బీజేపీలో చేరారు. 67 గిరిజన నేత అయిన చంపయి సోరెన్ 'జారా?ండ్ టైగర్'గా పేరుంది. 1990లో జారాండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు. 2000లో బీహార్ నుంచి జారా?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. 1991లో అవిభక్త బీహార్‌లోని సరాయికేల అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత జేఎంఎం టిక్కెట్టుపై 2000, 2005, 2009, 2014, 2019లో వరుసగా గెలుపొందారు.

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు



మొదటి పేజి తరువాయి

తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు.

ముగిసిన భేటీ.. మావోయిస్టులపై కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్ అని ఆయన ఈ సందరరేగా అభివరి?ంచారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ కోసం గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయన్నారు. చెరువుల అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా అనేది తమకు లేదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత అజెండాలు అనేవే లేవని ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైదారబాద్ నగరంలోనే కాదు.. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిరయాలపై మండిపడుతున్నారు. అలాంటి వేళ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

# ఏపీకి రెండు తుఫాన్ల తీవ్ర హెచ్చరిక!




మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వర్షాలు వదలడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాకాలం పూర్తయి చలికాలం సమీపిస్తున్నప్పటికీ వర్షాలు ఇంకా కొనసాగుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ వర్షాలు కురుస్తున్న పరిస్థితి ఉంది. ఇక ఏపీలో రానున్న మూడు రోజులు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

### అక్టోబర్ లో రెండు తుఫాన్లు

ఈ అక్టోబర్ నెలలో అరేబియా సముద్రంలోనూ, బంగాళా ఖాతంలోనూ రెండు తుఫాన్లు ఏర్పడే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు దక్షిణ కోస్తా తీరం వెంబడి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని అలాగే ఉత్తర కేరళ దక్షిణ అంతర్గత కరా?టక మీదుగా ఆగ్నేయ అరేబియా సముద్రం నుంచి రాయలసీమ వరకు ద్రోణ విస్తరించి ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

### ఏపీలో వర్షాలు ఈ జిల్లాలలోనే

దీని ప్రభావంతో మంగళవారం ఏపీలోని పది జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అక్టోబర్ నెలలో ఏర్పడే రెండు తుఫానుల కారణంగా ఏపీలోని పలు జిల్లాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈనెల 10వ తేదీ తర్వాత ఏపీలోని కోస్తా జిల్లాలలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### రేపు ఈ జిల్లాలలో వర్షాలు

ఇక మంగళవారం నాడు అల్లూరి సీతారామరాజు, మన్యం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, క ృష?, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైయస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, శ్రీ సత్య సాయి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.


### రేపు ఈ జిల్లాలలో తేలికపాటి వర్షాలు

అలాగే శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కోనసీమ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇదిలా ఉంటే ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పలు జిల్లాలలో మోస్తరు వర్షాలు కురిశాయ.

### నేడు ఈ జిల్లాలలో కురిసిన వర్షాలు

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, క ృష? ,ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో నేడు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసినట్టు వాతావరణ శాఖ తెలిపింది. అక్టోబర్ నెలలోనూ ఏపీని వర్షాలు వదిలే అవకాశం కనిపించడం లేదని ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో ఏపీలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# లిక్కర్ లాటరీలో జోక్యంపై సర్కార్ సీరియస్



మొదటి పేజి తరువాయి

వరస కథనాలు రాసింది. లిక్కర్ లాటరీ వ్యవహారంలో ఆంధ్రజ్యోతి కథనాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించింది. ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

జోక్యం ఉండదు..

లిక్కర్ లాటరీ కోసం ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో షాపు కోసం రూ.2 లక్షల డీడీ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ డబ్బులు నాన్ రీఫండబుల్. లిక్కర్ షాపులో విషయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుంటారని తెలిసింది. ఇదే విషయాన్ని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వరసగా కథనాలు రాసింది. ఏబీఎన్ కథనాల గురించి సీఎం చంద్రబాబు అధికారులను ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకున్నారు. మద్యం షాపులో ఎవరి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల కోసం అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు. కొందరు వ్యాపారులను కూటమి ఎమ్మెల్యేలు బెదిరిస్తున్నారని తెలుస్తోంది. మెయిన్ సెంటర్లలో అప్లై చేసుకునే వారిపై కూటమి ఎమ్మెల్యేలు ఫోకస్ చేశారు. ఇదే విషయాన్ని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనాలు రాసి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. లిక్కర్ షాపుల దరఖాస్తు కోసం 48 గంటల సమయం మాత్రమే ఉంది. దాంతో లిక్కర్ లాటరీకి సంబంధించి ఎవరి ప్రమేయం ఉండదని, ఎవ్వరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

### ఏబీఎన్ కథనాలు..

లిక్కర్ లాటరీకి సంబంధించి ఏబీఎన్ వరస కథనాలు రావడంతో లిక్కర్ సిండికేట్లలో కలవరం మొదలైంది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనాలతో తమకు ఎసరొచ్చే ప్రమాదం ఉందని భావిస్తోంది. వారికి తెలిసిన కొందరు ఎమ్మెల్యేలకు ఈ విషయం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. సదరు ఎమ్మెల్యేలు అధికారులకు ఫోన్ చేసి ఒత్తిడి చేసినట్టు సమచ్చారం. విషయం సీఎం చంద్రబాబు వరకు తెలియడంతో, ఏమి చేయలేమని.. నిబంధనల మేరకు షాపుల కేటాయింపు ఉంటుందని అధికారులు తెలియజేసినట్టు తెలుస్తోంది.

# త్వరలో మాల్దీవుల్లో ప్రధాని మోదీ పర్యటన

ఢిల్లీ: మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుతో చర్చలు ఫలప్రదంగా కొనసాగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జును భారత్‌కు రావడాన్ని నేను స్వాగతిస్తున్నా. వాతావరణ మార్పు, నీటి వనరులు, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, ఇరు దేశాలకు చెందిన కొన్ని రంగాలలో ఆర్థిక సంబంధాలు, కనెక్టివిటీ, సాంస్క ృతిక అనుసంధానం, సహకారాన్ని మెరుగుపరచడానికి గల మార్గాలను ఈ సమావేశంలో చర్చించాం"అని మోదీ పేర్కొన్నారు. మాల్దీవుల్లో పర్యటించాల్సిందిగా మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

### 5 రోజుల పర్యటన..

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్‌లోకి అడుగుపెట్టారు. సుమారు 12 మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న ముయిజ్జును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతించారు. ఇంతకు ముందు జూన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముయిజ్జు హాజరయ్యారు. ఈసారి భారత్‌లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ముంబయి, బెంగళూరులో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ఈ క్రమంలోనే ప్రధానిమోదీతో ముయిజ్జు సోమవారం సమావేశమయ్యారు. గతేడాది నవంబరులో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్‌తో ఆ దేశ సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా మద్దతుదారుగా పేరొందిన ముయిజ్జు..

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జములమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ సోమవారం భూమి పూజ చేశారు.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి గతంలో అమరచింత పట్టణంలోని మూలమల్ల వెళ్లే రోడ్డు నుంచి జములమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం సిడిపి నిధులచే 15 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ నిధులతో సి సి రోడ్డు 3 పొడవు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అమరచింత బీఆర్ఎస్ నాయకులు నాగభూషన్ గౌడ్ ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్సే. రాజు ,అమరచింత బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్,కౌన్సిలర్ లెనిన్ రాజ్ కుమార్ అమరచింత బి.ఆర్.ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముదిరాజ్ రమేష్ అక్కల నరసింహులు గౌడ్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జింక రవి బాలరాజుపాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



కుత్బుల్లాపూర్ (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) :చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 45 లక్షల రూపాయల విలువగల 114 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, పరిశే శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, జునైద్, మక్సూద్ అలీ, వాహీద్, ప్రభుదాస్, సాజిద్, పెద్ద వెంకట స్వామి, గుబ్బాల లక్ష్మీ నారాయణ, ఇస్మాయిల్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఆటో బలరాం, యేసు, మహిళా నాయకురాలు దేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్ (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి రాజ్ గారి ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కొరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎన్.ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి మరియు కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీ లు 420 హామీలు అమలు చెయ్యలేక అడ్వాటేజింగ్ కోసం దేశ ప్రధాన మంత్రి పై విమర్శలా

డా జాడి రామరాజు నేత



హన్మకొండ (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : అక్టోబర్ 7 సోమవారం రోజున హన్మకొండ జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి హన్మకొండ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజునేత హాజరై మాట్లాడుతూ దళిత మోర్చా నాయకులు కార్యకర్తలు కలిసి దళిత మోర్చాను అభివృద్ధి చేసుకుంటూనే కేంద్రప్రభుత్వం ప్రజలభివృద్ధికోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నదాని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అరు గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చలేక అడ్వాటేజింగ్ కోసం ముందు వరసలో ఉండే ములుగు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు మహిళ శిశుసంక్షమా శాఖమంత్రి భారతదేశ ప్రధాన మంత్రి ని విమర్శించడం ఏమిటని అన్నారు ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీలను మీ అవసరం కోసం రెచ్చగొట్టి లబ్ధిపొందడమేనా లేక ఆదివాసీలా అభివృద్ధికి ఏమైనా అభివృద్ధి కార్యమాలు చెప్పట్టే అవకాశం ఉన్నాదా లేదా అని అన్నారు ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ను ఆమెదించేలా చూడాలని అన్నారు ఏటూరునాగారం బస్సు డిపో నిర్మాణం కోసం 10కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి బస్సు డిపో తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్ భరీగల పనికర్ వినయ్ సాగర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం ఖాయం : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య )



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ఉమ్మడి క ృష?,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సోమవారం నాడు జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళావేదిక నందు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లస్టర్,యూనిట్,బూత్ కన్వీనర్లు మరియు నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఏర్పాటు చేసారు.

### అశోక్ బాబు మాట్లాడుతూ:

క ృషా?-గుంటూరు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు నమోదు ప్రక్రియ ఈ నెల 30 నుంచి ప్రారంభం కానుందని దీనికి అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ:

ఆలపాటి విజయం దాదాపు ఖాయం అన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల వ్యక్తి ఆలపాటి రాజా అన్నారు. ఆయన విజయానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి గత ఎన్నికల్లో ఎలాంటి విజయం సాధించామో అలాంటి విజయం మరల ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించాలన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు నడయాడిన ప్రాంతంలో తాను ఎన్నికల్లో పోటీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన పేదవానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఆయన బాటలోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మన రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న పరిపాలన తీరు మనందరికీ గర్వకారణం అన్నారు. వాళ్ళ నాయకత్వంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నా విజయానికి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. గత ఐదేళ్లు ఎలాంటి పాలన జరిగిందో మనమందరం చూసామని అలాంటి కలుపు మొక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తీసి ప్రక్కన పారేశాల మన విజయం ఉండాలన్నారు. పరిపాలన అంటే ఇలా ఉండాలి అని చాటి చెప్పిన నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. బడుగు బలహీన వర్గాలను చట్టసభలకు పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్ర, కట్టా వెంకట నరసింహారావు, మేక వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, తోట నాగమల్లేశ్వరరావు,కీసర రాంబాబు,కొల్లి మార్షల్ స్టాలిన్,ఈమని కిషోర్, గద్దె రాజ్యలక్ష్మి, అమ్మనబోయిన రాణి,తిరుమల దేవి, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు,గొట్టే నాగరాజు, నగరికంటి వెంకటి, సంగెపు బుజ్జి , సామినేని మనోహర్, గింజుపల్లి వెంకట్రావు,కుసుమలత, కాజా ,షోకత్ అలీ ఇది మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో తిట్టి ,దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయించండి....

## నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్ చందర్ కి వినతి....



రామగుండం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : గోదావరిఖని పట్టణంలోని వివిధ ఎస్సీ కులాల,పై జరుగుతున్న దాడులను కుల,దూషణల,ను నివారించేందుకు ఎస్సీ ఎస్టీ కులాల వారిని తిట్టి, దాడులు చేస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయించి బాధితులకు అండగా నిలవాలని కోరుతూ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఎన్టిపిసి జ్యోతిభవన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర నాయకత్వం లో వడ్డేపల్లి రామచందర్ని కలిసి దళిత కులాల పై జరుగుతున్న పలు సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకువచ్చారు. గోదావరిఖని పట్టణంలోని కానిస్టేబుల్ ఆర్నకొండ సదానందం, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ సాంబశివరావు కులం పేరుతో తిట్టి ఇంట్లోకి వెళ్ళనివ్వకుండా, గోడ అడ్డం పెట్టించిన వాటిపై ఫిర్యాదు చేశారు. కోరే శంకర్ ని కులం పేరుతో తిట్టి, చెప్పులతో కొట్టిన విషయం కూడా కోరే శంకర్ నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డే పల్లి రామచందర్ కి ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి మండలం దొంగ తుర్తి, గ్రామానికి చెందిన చెందిన భూపల్లి ప్రసాద్ ని, కూడా కులం పేరుతో దూషించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ,భూపెల్లి ప్రసాద్ నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యుల ద ృష్టికి తీసుకువచ్చారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కొంతమంది పోలీస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నిర్లక్ష్యం కాబడుతున్నాయని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. జిల్లాకు సంబంధించిన అనేక దళితుల సమస్యలను కూడా వడ్డేపల్లి రామ్ చందర్ ద ృష్టికి తీసుకువచ్చారు. అనేక సమస్యలపై అధికారులతో మాట్లాడుతానని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెలొరే అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాట ఓదెలు , సీనియర్ నాయకులు పంగ రాజయ్య, , బాధితులు ఆర్నకొండ సదానందం. కోరే శంకర్ , భూపెల్లి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం

### వడ్డేపల్లి రాంచందర్ కి, యాట ఓదెలకి, సన్మానం...

నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ ని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూల బోకే అందించి, శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సింగరేణి ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్, గా పదోన్నతి పొందిన సింగరేణి ఎస్సీ ఎస్టీ వెలొరే అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాట ఓదెలు ని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ శాలువా కప్పి సన్మానించారు.

# ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా తంగెళ్లపల్లి తిరుపతి



హసన్ పర్తి మండలం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి తిరుపతి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సేవలను గుర్తిస్తూ వైస్ చైర్మన్ గా నియమించిన ఈ సందర్భంగా తనకు సహకరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే నందించి బొకే శాలువాతో సత్కరించిన ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్పర్సన్ తంగెళ్లపల్లి తిరుపతి, మరియు హసన్ పర్తి మండల అధ్యక్షులు పో మహేందర్ రెడ్డి. బండ చంటి రెడ్డి. వట్టి శ్రీనివాస్. రామంచ దయాకర్. ఎద్దు సత్యం. పో చాలా వెంకన్న. మరియు తదితరులు వారి వెంట పాల్గొన్నారునా నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ క ృతజ్ఞతలు తెలియజేశారు



# ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పల్లె దయాకర్



హసన్ పర్తి మండలం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన పల్లె దయాకర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సేవలను గుర్తిస్తూ డైరెక్టర్ గా నియమించిన ఈ సందర్భంగా తనకు సహకరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే నందించి శాలువాతో సత్కరించిన ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్,ఈ నా నియామకానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కి, టీం పిసిసి న్యాయ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మాని శేఖర్ రావుకి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి కి,హసన్ పర్తి మండల అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి కి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపల్లి తిరుపతికి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డికి, జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ కి, మాజీ ఎంపిటిసి పరమేశ్వరి అశోక్ కి, నా నియమకానికి సహకరించినందుకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోజనగాని సంతోష్ గౌడ్, తోపేలా రమేష్,పోగుల రాజుకుమార్,ఆలేటి కుమారస్వామి, యాటకాల ఐలయ్య, జనగాని రమేష్ గౌడ్, తాళ్ల పెల్లి రామక ృష? గౌడ్,ఏలిమి కుమార్,పంజాల పరమేశ్వర్ గౌడ్, పంజాల కుమార్ గౌడ్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, వల్లాల అశోక్ గౌడ్,దుర్గ భవాని భక్తులు యాటకాల రంజిత్, తోపేలా సురేష్, బొజ్జ కుమార్, బొజ్జ అనిల్, తదితరులు పాల్గొన్నారు



# భారత జాతీయ మహిళా సమాఖ్య మరియు సిపిఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల(అక్టోబర్ 07 జనం రిపోర్టర్) :చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ పేస్ 2లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా సలహాదారునీలమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలులక్ష్మీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల హాజరైనారు ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ ను రకరకాల పూలతో అలంకరించి పసుపు కుంకుమలతో గౌరమ్మ ను పూజించి తెలుగింటి ఆడపడుచులు పట్టు వస్త్రాలు ధరించి ఎంతో ఆనందంగా చేసుకునే గొప్ప పండుగ ఈ బతుకమ్మ పండుగ అని తొమ్మిది రోజులు ఈ బతుకమ్మ సంబరాలు తెలుగింటి ఆడపడుచులు జరుపుకుంటారని వారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒకే రామస్వామి శంకర్పల్లి పార్టీ కార్యదర్శి సుధీర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ కాలనీవాసులు లలిత యాదమ్మ వెంకటమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల లాభాల బోనస్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్....

-సింగరేణి కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ...

-హైదరాబాద్ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా పంపిణీ...



రామగుండం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : సింగరేణి కార్మికులకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో జరిగిన సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సాధించిన లాభాలలో కార్మికులకు 33% దసరా సందర్భంగా లాభాల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. వారికి సమస్యలు పరిష్కరించడంలో ముందున్నదని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, వారికి లాభాల బోనస్ గా 5, 000 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత కొద్ది నెలలుగా సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పూర్తిస్థాయిలో సహకారం అందించమన్నారు. ఇందుకోసం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తో పలుమార్లు చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం, రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులతో పాటు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తోపాటు కార్మిక నేతలు పాల్గొన్నారు.

## రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ



చొప్పదండి,(అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాంలీల కార్యక్రమాన్ని నిర్వహించేందుకై సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం ఎస్.ఐ అనూష చే కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందరరేగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క ృష? మాట్లాడుతూ....విజయదశమి సందరరేగా నిర్వహించే రాంలీల ఉత్సవాన్ని ఈ నెల 12వ తేదీ శనివారం రోజున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.హిందూ సంస్క ృతి, సాంప్రదాయాలను పెంపొందించేలా ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభనను తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధు వులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, తోట కోటేష్, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, చెట్టిపెల్లి కిషన్, కొండ గంగయ్య, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, జిట్ట కుమార్, తాడూరి శివక ృష?, గుర్రం సమర్, సాయిగణేష్, కొత్తపెల్లి శ్రీనివాస్, అడెపు సురేష్, చెన్న క ృష?హరి, మోలుమురి అశోక్, అనుమండ్ల శ్రీనివాస్, పాకాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్....




రామగుండం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. 1్న సింగరేణి కార్మికులకు 33% లాభాల వాటా, చరిత్రలో ఎన్నడు లేనివిధంగా కాంట్రాక్టు కార్మికులకి 5వేల రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ్న 2. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే, ప్రతిపక్షాలు పార్టీలు బురద జరుగుతున్నాయని విమర్శించారు.్న 3. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు చాలీచాలనంతా పింఛన్ కేవలం 2000 మాత్రమే వస్తుంది, దీనిని పెంచాలి అంతే కాకుండా వీరికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా క ృషి చేయాలని కోరడం జరిగింది. 4.సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతింటి పథకం పైలెట్ ప్రాజెక్టు కింద మా రామగుండం నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని చెప్పడం జరిగింది. 5. సింగరేణి నిధులతో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ కేవలం సింగరేణి పిల్లలకి 7% మాత్రమే ఉంది దీనిని 25% పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.్న 6. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదల సంబంధించి జీవో నెంబర్ 22 ని వెంటనే అమలుచేయాలి అని చెప్పడం జరిగిందనీ తెలిపారు.

## మృతుడు భూషయ్య పార్వతీహానికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గణేష్

రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : నగరం మండలం దాసరి పాలెంలో కూటమి నేతల దాడిలో మ ృతి చెందిన వైసిపి కార్యకర్త భూషయ్య. ఆయన మరణవార్త తెలిసి హుటాహుటిన బయలుదేరిన మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె ఇన్చార్జి %ఱ=%. ఈవూరి గణేష్ భూషయ్య పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి ఘనమైన నివాళులు అర్పించి మ ృతుని కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి మ ృతుని కుటుంబాన్ని ఓదార్చి మీకు నేను అండగా ఉంటాను అని ధైర్యం చెప్పారు.మ ృతుని కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ అండగా వుంటుంది అని ఆయన భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సీపీ నాయకులు కాశీ ప్రభాకర్ రావు,బగ్గ రెడ్డి, రవి రెడ్డి,పాపారావు గౌడ్,వంగర వెంకటేశ్వరావు మొదలగు వారు పాల్గొన్నారు ఈ సందరరేగా డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి నాయకులు అరాచకాలు మాని ప్రజలు అందించిన అధికారాన్ని రాష్ట్రంలో ప్రజారంజిక. పాలన అందించాలని హితవు పలికారుల

## రామగుండం కార్పొరేషన్,8ఇంక్లైన్ కాలనీలో పలుచోట్ల అమ్మవారిని దర్శించుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్....



రామగుండం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) :రామగుండం కార్పొరేషన్ లోని 8ఇంక్లైన్ లైన్ కాలనీ లో పలుచోట్ల, వకీల్ పల్లి మైన్ లో అమ్మవారిని దర్శించుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ లోని పలు చోట్ల అమ్మవారికి దర్శించుకుని, ప్రతేకపూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటు అనంతరం అమ్మవారి ఈ ప్రాంత ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, అలాగే ఈ ప్రాంతంలోని ప్రజలు సుభిక్షంగా క్షేమంగా ఉండాలని అమ్మవారిని వేడుకోనడం జరిగింది. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని 'డబుల్ మెజారిటీ' తో గెలిపించాలి :

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించేందుకు నందిగామ నియోజకవర్గంలో శ్రేణులు అందరూ కష్టపడి పనిచేయాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నాడు స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి క ృష? - గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నియోజకవర్గ ముఖ్య నేతలు పట్టణ పోలింగ్ బూత్ ఇన్చార్జిలతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందరరేగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఆలపాటి రాజా మంత్రిగా,ఎమ్మెల్యేగా పార్టీకి ఎనలేని సేవలందించారని ఎంతో సౌమ్యమైన వ్యక్తి అని తెలిపారు. పట్టభద్రుల ఓట్లను షెడ్యూల్లోగా అధికంగా చేర్పించాలన్నారు. ఇప్పటి నుంచే అభ్యర్థి గెలుపునకు అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ -6 పథకాలను అమలు చేసి తీరుతుందని ఇప్పటికే పెన్షన్ను రూ.1000 పెంచి అందించడం జరిగిందని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ అందించడంతోపాటు మహిళలకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు నందిగామ పట్టణ పోలింగ్ బూత్ ఇన్చార్జిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల వ్యాను ఢీకొని వ్యక్తికి గాయాలు



రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని పాల వ్యాను ఎదురుగా వచ్చి ఢీ కొట టంతో వ్యక్తికి గాయాలైన సంఘటన నిజాంపట్నం లో సోమవారం ఉదయం జరిగింది వివరాల్లోకి వెళ్తే నిజాంపట్నం గ్రామానికి చెందిన గంగుల చిన్న మీరయ్య ఉదయాన్నే తన చేను చూసి వద్దామని నిజాంపట్నం నుండి రేపల్లె వైపు స్కూటీపై వెళ్తుండగా రేపల్లె నుండి నిజాంపట్నం వస్తున్న పాల వ్యాను గురుకుల పాఠశాల సమీపంలో స్కూటీని ఢీకొట్టగా మీరయ్య స్కూటీ తో కింద పడ్డాడు. గాయాల పాలైన మీరయ్యను నిజాంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య హాస్పటల్లో చికిత్స పొందుతున్న మీరయ్యను పరామర్శించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి వైద్యశాలకు పంపుతున్నారు.

## ఆర్డీవో కార్యాలయానికి ఆరు ఫిర్యాదులు



రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ప్రజా సమస్యలను సత్వరమే సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేసిందని రేపల్లె డివిజనల్ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తెలియజేశారు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు ప్రజా ఉద్యమాలు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన 6ఫిర్యాదు వచ్చాయని వాటి వివరాలను తెలియజేశారు 1రేపల్లె పట్టణాభివ ృద్ధి సంఘం వారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వము ప్రతిపాదించుచున్న 30 జిల్లాల ప్రణాళికలో రేపల్లె రెవెన్యూ డివిజన్ ను తెనాలి జిల్లా నందు విలీనం చేయవలసిందిగా కోరుతూ ఒక రిప్రజెంటేషన్ ను ఇచ్చి ఉన్నారు 2,రేపల్లె మండలం ఉప్పూడి గ్రామం నందు సబ్బనేని సత్యనారాయణ అనువారు వారి ఇంటి స్థలము మరియు వారి ఇంటికి వెళ్ళు రహదారి మార్గమును ఆక్రమించుకొని ఉన్నారని తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామం నుండి ఒడుగు రాంబాబు అనువారు వారి పొలమున ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. గుంటూరు గ్రామ కాపురస్తులైన బసువుల సాంబశివరావు గారు చుండూరు మండలం ఆలపాడు గ్రామం నందు తమకు గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. వేమూరు మండలం వేమూరు గ్రామం నుండి దున్న సుమలత అనువారు వారి కుటుంబ సభ్యుల మధ్యగల సమస్యనుపరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 6. కొల్లూరు మండలం పోతర్లంక గ్రామం నుండి గురిపర్తి వెంకటేశ్వరరావు అనువారు వారికి గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ నవోదయ అన్నారు మొత్తం 6 అర్జీలు వచ్చినవి. అని వాటిని ఆయా శాఖలకు పంపించి సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ప్రేమానుమాది దాడి కేసులో ముగ్గురికి గాయాలు



రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం కనకాల గ్రామంలో ఓ ప్రేమానువాది దాడి చేసిన కేసులో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే షేక్ మస్తాన్ వలి కనగాల గ్రామం చెందిన పెద్ద కుమార్తె గుళ్ళపల్లి నందు 10వ తరగతి చదువుతుండగా చెరుకుపల్లి మండలం, రాజోలు గ్రామానికి చెందిన కుంచాల భార్గవ్ రెడ్డి అనే అతను ప్రేమించమని వెంటపడుతున్నట్లు అ విషయం తెలిసి ఆమె తల్లి దండ్రులు అమ్మాయిని చదువు మాన్పిచ్చి అమ్మాయికి పెళ్లి సంబంధాలు చూస్తున్నారని కోపంతో సోమవారం ఉదయం సుమారు 1.30 గంటల సమయంలో కుంచాల భార్గవ్ రెడ్డి మరియు అతని స్నేహితుడు విజయ భాస్కర్ రెడ్డి ఇద్దరు కత్తి, ఇనుప సుత్తి తీసుకుని మస్తాన్ వలి మరియు అతని కుటుంబ సభ్యులపై దాడి చేయగా వాళ్లకి రక్తగాయములు అయినట్లు, వాళ్ళు రేపల్లె గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. షేక్ మస్తాన్ వలి ఇచ్చిన ఫిర్యాదు పై చెరుకుపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

## ఉప సర్పంచులకు వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు



రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : గ్రామాల అభివ ృద్ధి కోసం ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 25వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేయవలసిన పనులను తెలియజేశారు గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు చర్యలను వివరించారు దోమల నివారణకు గ్రామాల్లో తీసుకోవలసిన చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు బ్లీచింగ్ తరలించడం గ ృహ పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడను తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరించేలా చూడాలన్నారు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ను పగడ్బందీగా అమలు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ ను చేయించాలని తెలియజేశారు తొలుత జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అరవపల్లి, బొందలగరువు, బేతపూడి, చాటరుగడ్డ ,చెన్నుపల్లి వారి పాలెం, గంగడి పాలెం ,గుడ్డికాయలంక, కైతేపల్లి ,కారుమూరు ,కామరాజు గడ్డ నాథ్, కామరాజు గడ్డ సౌత్, మోర్లవారిపాలెం ,లంక వాని దెబ్బ, గ్రామాల ఉప సర్పంచ్లు ఇరువురు వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్డీ ప్రధానం.



చేబ్రోలు మండలం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇనార్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వేల్పుల నాగిరెడ్డికు తమ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలియజేసారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ నోవెల్ ఫ్రేమ్వర్క్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ సెగ్మెంటేషన్ ఆఫ్ బ్రీస్ట్ టూమర్స్ బై యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇనార్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.సుబ్బారావు గైడ్గా వ్యవహరించారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 1 ఎస్సీఐ పేపర్, 7 స్కూపస్ పబ్లికేషన్స్, 3 కానారేన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టాపొందిన వేల్పుల నాగిరెడ్డిను విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌశిక దంపతులు....





రామగుండం (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : సోమవారం పోట్యాల గ్రామంలోని గంగపుత్ర సంఘం వారు నెలకొల్పిన శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, వారి ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని, పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కేశోరాం సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి, వారి సతీమణి కార్పొరేటర్ కౌశిక లత, వారి కుమారుడు కౌశిక భరత్,వారి వెంట సోమనపల్లి మాజీ సర్పంచ్ కొల్లూరు సత్య సతీష్, పొట్యాల నాయకులు బొంద్ల అశోక్, గాలేంకి ప్రసాద్, నిమ్మరాజుల రవి,దారంగుల కుమార్,ఒల్లెపు మల్లేష్, పులి శ్రీనివాష్, యాదండ్ల అర్జుపాల్, బోనగిరి కుమార్, గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఏసి డిపిఓగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర



రేపల్లె (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ఏసి డిపిఓగా బాధ్యతలు చేపట్టిన సుచిత్ర సోమవారం రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ని మర్యాద పూర్వకంగాకలిశారు ఈ సందరరేగా ఆ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

## ప్రజావాణికి 84 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 07 జనం రిపోర్టర్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సివరేజ్ డీపీఆర్ను అందజేసిన ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, : మూసీ ప్రక్షాళన విషయంలో దూకుడు మీదున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హైదరాబాద్ నగరంలోని సీవరేజ్ను మూసీలో కలవకుండా చూసేందుకు ఉద్దేశించిన హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్(సీఎస్ఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం సాయం కోరారు. మాస్టర్ ప్లాన్ను అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ను అభ్యర్థించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్రెడ్డి సోమవారం నిర్మాణ్ భవన్లో ఖట్టర్తో భేటీ అయ్యారు. హైదరాబాద్తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని 7,444 కి.మీ మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ను రూపొందించినట్లు తెలిపారు. సదరు డీపీఆర్ను కేంద్ర మంత్రికి సీఎం అందజేశారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో నగరంతో పాటు సమీప మునిసిపాలిటీలలో 100 శాతం ద్రవరూప వ్యర్థాలను శుద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. హైదరాబాద్లో మురుగు శుద్ధి వ్యవస్థ పురాతనమైనదని, ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని తెలిపారు. సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని చెప్పారు. హైదరాబాద్లో మూసీ నది 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోందని, దానికి ఇరువైపులా కలిపి 110 కిలోమీటర్ల మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని వివరించారు. ఈ మురుగు మూసీలో చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్ను రూపొందించినట్లు చెప్పారు. డీపీఆర్ను ఆమోదించాలని, పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

### మెట్రో రెండో దశకు సహకరించండి

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర డీపీఆర్లు పూర్తయినట్టు ఖట్టర్కు రేవంత్ వివరించారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, కేంద్రం సగం భరించాలని కోరారు. త్వరలోనే డీపీఆర్ను సమర్పిస్తామని చెప్పారు. ప్రాజెక్టు త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని కోరారు.

### వరద సాయం చేయండి

ఇటీవల భారీ వర్షాల వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించేందుకు రూ.5438 కోట్లు విడుదల చేయాలని సీఎం రేవంత్రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు భారీ వర్షాల వల్ల తెలంగాణలో జరిగిన నష్టాన్ని అమిత్షాకు వివరించారు. 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రహదారులు, కల్వర్టులు, చెరువులు, కాలువలు దెబ్బ తిన్నాయని, లక్షకు పైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయని తెలిపారు. కేంద్ర బృందం ఇప్పటికే నష్టపరిహారాన్ని అంచనా వేసిందని, తక్షణం రూ.5438 కోట్లు విడుదల చేస్తే మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతుల పనులు చేపడతామని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ కింద విడుదల చేసిన రూ.416.80 కోట్ల నిధులకూ, పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులకూ ముడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో అదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ అసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చాలని రేవంత్రెడ్డి అమిత్ షాను కోరారు. గతంలో ఈ జిల్లాలను నక్సల్స్ పీడిత జిల్లాల్లోంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. మహారాష్ట్ర, ఛత్తీసగఢ్లు తెలంగాణ సరిహద్దుల్లో ఉన్నాయని, ఈ రాష్ట్రాల నుంచి మావోయిస్టులు తెలంగాణలో కార్యక్రమాలను విస్తరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం, అలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్, జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్కు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్లో ఉందని, రూ.18.31 కోట్లు విడుదల చేయాల్సి ఉందని రేవంత్రెడ్డి తెలిపారు. 1065 మందిని స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల, మహాముత్తారం, కాటారం పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ శిక్షణకు రూ.25.59 కోట్ల అదనపు బడ్జెట్ అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న రాష్ట్ర విభజనల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. షెడ్యూలు 9 లోని ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీకి, షెడ్యూలు 10లోని సంస్థలకు సంబంధించిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు తోడ్పడాలని కోరారు. పునర్విభజన చట్టంలో ప్రస్తావించని ఆస్తులు, సంస్థలు తమవేని ఏపీ చెప్పుకుంటోందని, ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అదనగా 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని అడిగారు. విభజన సమయంలో కేవలం 76 మంది ఐపీఎసలను కేటాయించారని గుర్తు చేశారు. ఐపీఎస్ కేడర్ సమీక్షను వెంటనే చేపట్టాలని అడిగారు. రెండు సమావేశాల్లో సీఎస్ శాంతకుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

### రేవంత్తో కొండా విశ్వేశ్వర్రెడ్డి భేటీ

ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. జీవో 111 కింద గ్రామాలను సుస్థిర అభివృద్ధి జోన్గా ప్రకటించాలని, పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న సీతంపూర్ ఆలయ భూముల గురించి, కాళేశ్వరం గురించి కూడా చర్చించినట్లు కొండా తెలిపారు.

జనం

సంపాదకీయం

# నింద భోజనం

## (విశ్లేషణ)

కొన్ని నైతిక బోధలు అన్నిచోట్లా కనబడతాయి. అబద్ధము ఆడరాదు. జీవహింస చేయరాదు... ఇలా! కానీ, వారణాసిలోని కబీర్ జన్మస్థలైన కబీర్ మఠ్‌కు వెళ్లినప్పుడు అక్కడ కనిపించే మొదటి నైతిక బోధ 'నిందలు వేయరాదు' అని! కబీర్ దాస్ తన ప్రబోధాలలో ఎక్కువగా అప్రమత్తం చేసింది నిందలు వేసే వారి గురించే!! 'వేయిమంది పాపులను కలిసినా ఫరవాలేదు నిందలు వేసే ఒక్కణ్ణి తప్ప. నిందలు వేసే వాని శిరము వేయి పాపాల పుట్ట' అన్నాడాయన. సిసలైన వేటగాడు ఉత్త చేతులతో ఇంటికొచ్చి నింద అడవి మీద వేయడు. ఆహార సేకరణ కాలంలో అనునిత్యం చెమటోడ్చి, రక్తం చిందించి ఆహారం సేకరించుకోవాల్సి వచ్చినప్పుడు ప్రతి బలహీన పురుషుడు నోటికి నేర్చిన మాట నింద. వేటే దొరకలేదు... నది పొంగింది... తేనెటీగలు తరుముకున్నాయి... బాణం దిగినా సరే పారిపోయింది. తర్వాతి కాలంలో సకల చేతగానితనాలకీ, అగణిత అప్రయోకత్వాలకీ చవటలు వెతుక్కునే అన్ని నిందలకూ కనిపెట్టుకున్న అడ్రస్ ఒకటి ఉంది. దాని పేరు ఖర్మ. నింద ఖర్మ మీద వేస్తే ఆ తర్వాత మన దేశంలో వేరే ఏమీ చేయనక్కర్లేదు. 'ఏం చేస్తామండీ ఖర్మ' అని తడవకోసారి అంటూ ఉంటే చాలు. సాఫల్య కర్మల కోసం కాదా కర్మ?అప్రయోజకత్వం అక్కసుకు సింహద్వారం. వైఫల్యం అహంకారానికి గొడ్డుకారం. కళ్లెదుట కష్టపడి పని చేసేవాడు, భార్యాపిల్లలను చక్కగా చూసుకునేవాడు, డబ్బు జాగ్రత్త చేసుకునేవాడు, తెలివిగా మసలుకునేవాడు, వ్యసనాలకు దూరంగా ఉండేవాడు, వచ్చిన విద్యను అంటిపెట్టుకుని ఉండేవాడు, తెగించి కొత్తదారులు కనిపెట్టేవాడు... వీళ్లంతా ముందుకు వెళుతుంటే విజేతలై అధిగమిస్తుంటే ఇవన్నీ చేయలేని, చేయరాని, చేసేందుకు కనీసం ప్రయత్నించి చూడని ప్రతి గాడిదకూ చేతికి అందే మారణాయుధం నింద. గెలిచినవాడిని ఓడించేందుకు ధర్మబద్ధమైన ఏ ఆయుధమూ లేని పరాజితుడు అంతిమంగా ప్రయోగించే పాశుపతాస్త్రం నింద. ఇది టీకా లేని క్రిమి. నాల్కల ద్వారా వ్యాపించే మహమ్మారి. పాఠశాల విద్య తద్వారా తెలుగు భాష ముందుకు సాగడానికి చిన్నయ సూరి ఆవిష్కృతం చేసిన అతి ముఖ్యమైన కృషి 'బాల వ్యాకరణం' వేలాదిగా అమ్ముడుపోవడం మొదలుపెట్టాక ఆయన మీద పడ్డ నింద- అది కాపీ రచన అని... అది వేరెవరో పండితుడు రాశాడు అని. చిన్నయ సూరి ఈ గండం నుంచి గట్టెక్కడానికి గురు సమానులైనవారి వైపు ఆశగా చూస్తే వారూ చేసిన పని 'అవును.. కాపీయే' అని నిందించడం. ఐదారేళ్లు చిన్నయ సూరి నిందను మోశాక నింద ఓడిపోయింది. చిన్నయ సూరి మిగిలాడు. ఒక వేశ్య రచన చేయుటయా... ఆస్థానాలలో ఆడే దేవదాసి కవిత్వం చెప్పుటయా అని నాటి పెద్దలకు ముద్దు పళని మీద ఆగ్రహం వచ్చింది. 'లోపల ఏముందో తర్వాత.. ముందు అశ్లీలం అని నింద వేయండి' అన్నారు. ఆ నిందను జయించి తెలుగు సారస్వతంలో తన స్థానం దక్కించుకోవడానికి 'రాధికా సాంత్వనం' ఎంత సాంత్వనం కోల్పోయిందని? తప్పులు, పొరపాట్లు చేయడం మానవ సహజం. పురాణాలూ ఈ సందర్భాలను ఎత్తి చూపాయి. రాముణ్ణి మాయలేడి వెంట పంపి సీత తప్పు చేసింది. ఆ తప్పు వల్ల ఆమెలో ఆందోళన జనించింది. ఆ ఆందోళన ఇంగితం కోల్పోయేలా చేసింది. ఎంతకూ రాని రాముని గురించి పరితపిస్తూ, రక్షణకు వెళ్లమని, 'నా మీద కన్నేసి నువ్వు కదలడం లేదు కదూ' అని లక్ష్మణుడి మీద నింద వేసే సరికి అతడు హతాశుడయ్యాడు. తర్వాతి కాలంలో ఈ సీతమ్మే ఘోర నిందను ఎదుర్కొంది. అగ్నిపునీతగా నిలిస్తే తప్ప నింద వదల్లేదు. సకల లీలా మాధవుండైన శ్రీకృష్ణుడు కూడా నిందచేసే లీలకు చకితుడయ్యి జాంబవంతుడితో యుద్ధానికి దిగాడు శమంతకమణి కోసం! ఆ మాటకొస్తే ఆడిన మాట తప్పాడన్న నింద వస్తుందన్న భయం లేకపోతే హరిశ్చంద్రుడు పడేవాడా అన్ని కష్టాలు? దేనికీ జడవనివాణ్ణి జడిసేలా చేయగలదు నింద.నిందలు ఎందుకు వేస్తారు అంటే అది చాలా సులభమైన పని కనుక అంటారు మనస్తత్వ శాస్త్రవేత్తలు. గుచ్చుకుంటున్న స్వీయ వైఫల్యాలకు కాసింత మలాము రాసుకోవడానికి ఎదుటివారికి మలం పూస్తారు ఇట్టివారు. అక్కసును, ద్వేషాన్నీ గెలుపుగా మార్చుకునేందుకు దేశాలపై, జాతులపై, మతాలపై, కులాలపై, వ్యక్తులపై, సార్థకులపై నిందలు వేస్తారు. నిందకు దండన అనుమతి ఉంది. చేతబడి చేస్తున్నారన్న నింద వేశాక ఊరంతా కలిసి వారిని చంపుతుంటారు. నింద బలిగోరుతుంది. విడిపోయి తమ దారి తాము చూసుకుందామనుకునే తోబుట్టువులు ఇవాళ సుపారీ ఇస్తున్నది నిందకే. నిందలు వేసేవారు పదేపదే నెగెటివ్ ఆలోచనల్లో చిక్కుకుని ఏమీ సాధించలేక చరిత్రహీనులుగా మిగులుతారనడానికి ఆధారాలున్నాయి. నేటి సోషల్ మీడియా అంతా నిందలు వేసే మందబుద్ధు లతో ఎంతగా నిండి ఉందంటే రోజూ వేల కొలది పోస్టుల పాపపుకూడు ఉడికి వడ్డనవుతున్నది. ఈ భోజనానికి ఎగబడుతున్న అమాయకులు ఎందరో. కవులు, రచయితలు ఎప్పుడైనా ఈ దారి తొక్కుతున్నారా ప్రయివేటు సంభాషణలను నిందలతో నింపుతున్నారా, చెక్ చేసుకోవాలి. మొదట నింద వేసినవారు సచ్ఛీలురు అయిపోవడం నింద సమకూర్చే అతి పెద్ద లాభం. అంత మాత్రం చేత నింద వేసిన వారు గెలిచినట్టు కాదు. మోసినవారు ఓడినట్టు కాదు. సదుద్దేశంతో సద్విమర్శ చేసేవారిని ఇంటిలో నాటే చెట్టంత దగ్గరగా ఉంచుకోమన్నాడు కబీర్ దాస్. సమాజం సద్విమర్శతో నిర్మితమవుతుంది. నిందతో కాదు. నింద నిందపడి పాడుగానూ!

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411,

# భారత రక్షణ వ్యవస్థకు మరింత బలం..

# ఇక శత్రు దేశాల వెన్నులో వణుకే..!



ఐరన్ డోమ్.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు దీని గురించి చర్చ జరుగుతోంది. శత్రుదేశాలు వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగిస్తున్నా సరే.. వాటిని మధ్యలోనే పేల్చేస్తూ తమ దేశాన్ని రక్షించుకుంటున్న ఇజ్రాయిల్ వైపు ప్రపంచం సంభ్రమాశ్చర్యాలతో చూస్తోంది. మన దేశంపైకి దూసుకొచ్చే క్షిపణులను మధ్యలోనే పేల్చేసే యాంటీ-మిస్సైల్ వ్యవస్థను ఆర్థికంగా బలంగా ఉన్న అనేక దేశాలు సమకూర్చుకున్నాయి. అయితే ఇజ్రాయిల్ జనాభా ప్రకారం చూసినా, వైశాల్యంలో చూసినా చిన్నదేశమే. అయినా సరే తమ అపారమైన మేధోశక్తితో అత్యంత పటిష్టమైన యాంటీ-మిస్సైల్ వ్యవస్థను తయారు చేసుకుంది. అందుకే అష్టదిక్కులా శత్రుదేశాలే ఉన్నప్పటికీ వాటన్నింటినీ ధీటుగా ఎదుర్కోగలుగుతోంది. ఇప్పుడు ఈ ఉపోదా?తం దేనికి అంటే.. ప్రపంచమే యుద్ధం అంచున నిలబడిన ఈ పరిస్థితుల్లో జనాభాలో అన్ని దేశాలను మించి భారత్ వంటి దేశంలో ఈ వ్యవస్థ గురించి చర్చించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తాజాగా మూడు 'ఎస్-400' రకానికి చెందిన యాంటీ-మిస్సైల్ యూనిట్లను భారత్‌కు రష్యా అందజేసింది. వచ్చే ఏడాది నాటికి మరో రెండు యూనిట్లను అందజేస్తామని తెలియజేసింది. ఈ విషయాన్ని ఎయిర్‌ఫోర్స్ చీఫ్ అమర్‌ప్రీత్ సింగ్ తెలియజేశారు. భారత్ గతంలో పొరుగున ఉన్న పాకిస్తాన్‌తో మాత్రమే శత్రుత్వాన్ని, సీమాంతర ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటూ వచ్చింది. ఇప్పుడు ప్రపంచంలో బలమైన సైనిక వ్యవస్థలు కల్గిన పెద్ద రాజ్యాల్లో ఒకటైన చైనా నుంచి కూడా ముప్పును ఎదుర్కొంటోంది. చైనా ఆక్రమిత టిబెట్‌లో భారత సరిహద్దుల వెంట పెద్ద ఎత్తున రోడ్లు, ఇతర మౌలిక వసతులను నిర్మిస్తూ మన దేశానికి సవాల్ విసురుతోంది. అంతర్జాతీయ సరిహద్దులను గౌరవించకుండా తరచుగా కవ్వింపు చర్యలకు సైతం పాల్పడుతోంది. దశాబ్దాల క్రితం అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న ఆ దేశం ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, లద్దాక్ ప్రాంతాల్లో దురాక్రమణలకు తెగబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశం తమ రక్షణ సామర్థ్యాన్ని వీలైనంత వేగంగా పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. చైనాకు ధీటుగా భారత్ కూడా సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలను పెంపొందించుకుంటోందని వైమానిక దళ చీఫ్ అన్నారు. వాయు మార్గంలో దూసుకొచ్చే క్షిపణులను మధ్యలోనే ఎదుర్కొని ధ్వంసం చేయగల బలమైన వ్యవస్థల్లో ఒకటైన ఎస్-400 యూనిట్లను సమకూర్చుకుంటోంది. రష్యా నుండి ఐదు %వా%-400 సిస్టమ్‌లను కొనుగోలు చేయడానికి భారతదేశం 2019లో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అందులో భాగంగా మూడు యూనిట్లు రష్యా నుండి ఇప్పటికే భారతదేశానికి అందాయి. మరో రెండు యూనిట్లు ఇంకా అందాల్సి ఉంది. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలుపెట్టిన నేపథ్యంలో భారత్‌కు రెండు యూనిట్లను సరఫరా చేయలేకపోయింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలో పర్యటించారు. తన పర్యటనలోనే ఎస్-400 క్షిపణి వ్యవస్థ సరఫరాకు సంబంధించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మాట్లాడారు. రష్యా నుంచి అందుకున్న మూడు %వా%-400 క్షిపణి వ్యవస్థలను చైనా సరిహద్దు ప్రాంతాల్లో భారత్ మోహరించింది. ఇలా చేయడం ద్వారా భారత సరిహద్దులో సైనిక బలం మరింత బలపడింది.

### ఎస్-400 ప్రత్యేకతలు ఇవే

వాయుమార్గంలో దూసుకొచ్చే క్షిపణులు, యుద్ధ విమానాలు, డ్రోన్లను ధ్వంసం చేయగల బలమైన ఆయుధమే ఎస్-400 శత్రు క్షిపణులను రాడార్ ద్వారా గుర్తించి గాల్లోనే ధ్వంసం చేయగల సామర్థ్యం దీని సొంతం. ఇది స్థిరంగా ఒక చోటనే ఉండే తరహా యాంటీ-మిస్సైల్ యూనిట్ కాదు. ఒక బలమైన ట్రక్ మీద దీన్ని ఏర్పాటు చేయడంతో ఎక్కడికి కావాలంటే అక్కడికి తరలించుకునే వెసులుబాటు ఉంది. %వా%-400 అనేది భూ ఉపరితలం నుంచి గాల్లోకి ప్రయోగించే క్షిపణి (%వూావీ%) వ్యవస్థ. రష్యా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ ద్వారా కేవలం శత్రుదేశం ప్రయోగించే క్షిపణులను మాత్రమే కాదు.. యుద్ధ విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులను కూడా గాల్లోనే ధ్వంసం చేసే సామర్థ్యం దీని సొంతం. %వా%-400 నాలుగు శ్రేణుల క్షిపణులను ప్రయోగించవచ్చు. 40 కి.మీ, 100 కి.మీ, 200 కి.మీ మరియు 400 కి.మీ దూరం ప్రయాణించగల క్షిపణులను ప్రయోగించవచ్చు. ఈ వ్యవస్థ 100 నుండి 40,000 అడుగుల ఎత్తున ఉన్న లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేయగలదు. ఇది 92%చీ6జు% ఎలక్ట్రానిక్ స్టీర్డ్ ఫేజ్డ్ యారో రాడార్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ రాడార్ దాదాపు 600 కిలోమీటర్ల దూరం నుంచి దూసుకొచ్చే లక్ష్యాలను గుర్తించగలదు. కేవలం 5 నుండి 10 నిమిషాల్లో ఇది ఆపరేషన్‌కు సిద్ధంగా ఉంటుంది. ఒక యూనిట్ నుండి ఏకకాలంలో 160 వస్తువులను ట్రాక్ చేయవచ్చు. ఒక లక్ష్యాన్ని ధ్వంసం చేయడం కోసం రెండు క్షిపణులను ఏకకాలంలో ప్రయోగించవచ్చు. ఇది 30 కిలోమీటర్ల ఎత్తులో కూడా తన లక్ష్యంపై దాడి చేయగలదు.

### రష్యన్ కంపెనీతో భారత్ ఒప్పందం

ఇలాంటి అధునాతన వ్యవస్థలను అవసరాల మేరకు కొనుగోలు చేయడమే కాదు, స్వయంగా భారత్‌లోనే తయారు చేసుకునేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రష్యాతో కుదిరిన ఒప్పందం ప్రకారం భారతకు ఐదు ఎస్-400 స్క్వాడ్రన్‌లు అందిన తర్వాత, ఈ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లోని భాగాలను భారతదేశంలో తయారు చేయడానికి సన్నాహాలు జరుగుతాయి. భారతదేశంలో %వా%-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ నిర్వహణ మరియు మరమ్మత్తు కోసం ఒక భారతీయ కంపెనీ, రష్యన్ తయారీదారు అల్మాజ్-ఆంటె మధ్య ఒప్పందం దాదాపు ఖరారైంది. ఇది భారత మరియు రష్యా కంపెనీల మధ్య జాయింట్ వెంచర్ అవుతుంది.

రెండవ దశలో, భారతదేశంలో వ్యవస్థకు అవసరమైన భాగాల ఉత్పత్తిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తారు. దీని కోసం రష్యన్ కంపెనీ భారతీయ కంపెనీతో జాయింట్ వెంచర్‌ను కూడా ఏర్పాటు చేసి సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. ఈ పనికి అవసరమైన సాంకేతికతను కూడా రష్యన్ కంపెనీ అందిస్తుంది. ఈ పని 2028 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు.

# అడవి తల్లి ఒడిలో రక్తపు మరకలు..

# ఎన్‌కౌంటర్‌లో 171 మంది మావోయిస్టులు హతం



దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది.

### ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు

నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా? లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

### 171 మంది మావోయిస్టులు హతం

ఈ ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార?ండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు.

# నా కూతురిలో మా అమ్మను చూసుకున్నా.. రాజేంద్ర ప్రసాద్ ఎమోషనల్

సీనియర్ హీరో, విలక్షణ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో కన్నుమూశారు. కార్డియాక్‌అరెస్ట్ కావడంతో నిన్న హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. కన్నా కూతురు మరణంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. నటుడిగా ఉన్నత స్థానానికి ఎదిగారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత హీరోగా మారి మెప్పించారు. ఎన్నో అద్భుతమైన లను తెలుగు ప్రేక్షకులకు అందించారు రాజేంద్రప్రసాద్. రాజేంద్ర ప్రసాద్ ముక్కుసూటి మనిషి. ఏదైనా మొహం మీదే చెప్పేయడం ఆయన నైజం.. రాజేంద్ర ప్రసాద్ పరసనల్ లైఫ్ గురించి ఎక్కువ మందికి తెలియదు. ఆయన కుటుంబం నుంచి ఎవ్వరూ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు. అయితే ఆయన కూతురి గురించి గతంలో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు రాజేంద్రప్రసాద్. సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ గా మారింది. ఒక ప్రీరిలీజ్ ఈవెంట్ వేదికగా ఆయన తన కూతురి







గురించి మాట్లాడారు. గతంలో బేవార్స్ అనే ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఆ లో సుద్దాల అశోక్ తేజ అమ్మ పై ఒక పాట రాశారు. దాని గురించి వివరిస్తూ.. అమ్మ లేని వాడు కూతురిలో అమ్మను చూసుకుంటాడు.. నా పదేళ్ల వయసలు మా అమ్మ గారు చనిపోయారు. నేను కూడా నా కూతురిలో అమ్మను చూసుకున్నా.. కానీ ఇప్పుడు నాకు నా కూతురికి మాటలు లేవు.. ఆమె ప్రేమించిన వాడితో వెళ్లిపోయింది. ఈ లో అమ్మ పాటను తన కూతురిని ఇంటికి పిలిపించి నాలుగుసార్లు వినిపించాను అని అన్నారు రాజేంద్రప్రసాద్. ఇప్పుడు ఆమె అనారోగ్యంతో కన్నుమూయడంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.